# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు

సంపుటి : 01 | సంచిక : 97 | వరంగల్ | గురువారం, 25 డిసెంబర్ 2025 | పేజీలు : 04



WANTED విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745






# రైతన్నలకి అండగా.. జిల్లా యంత్రాంగం

- ధాన్యం వేగవంతంగా కొనుగోళ్లు
- కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**పాలకుర్తి వాణి, జనగామ:** ధాన్యం కొనుగోళ్లు ప్రక్రియ అంటే ఒక సవాల్, సమస్యలతో కూడుకున్న ప్రక్రియ, కానీ జనగామ జిల్లాలో ఈ ప్రక్రియ చాలా సాఫిగా, సజావుగా, వేగవంతంగా సాగుతుందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తెలిపారు. ఎందుకంటె.. అధికారుల నిరంతర పర్యవేక్షణ, ఆధునిక సౌకర్యాల వినియోగం, వెను వెంటనే సమస్య ల పరిష్కారం, తేమ శాతం పరిశీలన, ఏరోజు వచ్చిన దాన్యాన్ని అదే రోజు తూకం వేయించడం, ట్యాబ్ ఎంట్రీ చేపించి.. డబ్బులు వెంటనే జమ చేయడం వంటివి చేయడమే ఇందుకు ఉదాహరణ అని తెలిపారు. ఏ సీజన్ కు ఆ సీజన్ లో కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పక్కా కార్యాచరణ వల్ల జిల్లా లో ఇప్పటి వరకు జరిగిన కొనుగోళ్ళ వివరాలు... గత ఖరీఫ్ రికార్డ్ కంటే ప్రస్తుత ఖరీఫ్ 202526 సీజన్లో ఇప్పటివరకు 37,101 మంది రైతుల నుంచి 14,73,608 క్వింటాళ్ళ వరి ధాన్యం కొనుగోలు చేసి మొత్తం 329.74 కోట్ల రూపాయలను నేరుగా రైతుల ఖాతాలలో జమ చేయడం జరిగిందని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. ఇది గత ఖరిఫ్ 202425 సీజన్ కంటే ఎక్కువ అని... గత ఖరిఫ్ 202425 సీజన్లో మొత్తం 9,10,431 క్వింటాళ్ళ వరి ధాన్యం కొనుగోలు చేసి మొత్తం 211.21 కోట్ల రూపాయలు రైతుల ఖాతాలలో జమ చేయడం జరిగిందన్నారు. అలాగే ఈ ఖరీఫ్ 202526 సీజన్లో సన్న ధాన్యం అమ్మిన రైతులకు బోనస్ రూపేణా ఇప్పటికే 12.01 కోట్లు వారి అకౌంట్లలో జమ అయిందన్నారు. జిల్లాలో ప్రొక్యూర్మెంట్ మొదలైనప్పటినుంచి నేటివరకు కొనుగోలు కేంద్రాలలో కొన్న ప్యాడి వెనువెంటనే ట్యాగ్ చేసిన మిల్లులకు పంపించి, సంబంధిత కొనుగోలు వివరాలు ఏరోజుకారోజు ఆన్లైన్ లో నమోదు చేయడం ద్వారా ఏ జిల్లాలో లేనివిధంగా రైతులకు వేగంగా డబ్బు చెల్లించడంతో రాష్ట్ర స్థాయిలో జనగామ జిల్లా ప్రధమ స్థానంలో ఉందన్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు నిరంతరం గ్రామ, మండల, జిల్లా స్థాయి అధికారులు పర్యవేక్షణ చేస్తూ ప్రతీ కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా, సాఫిగా సాగేలా అధికారులు కృషి చేస్తున్నారు.



జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ మరోసారి సత్తా చాటింది. ఎన్నికలు ఏదైనా ఫలితాలు మావే అన్న రీతిలో దూసుకెళ్తోంది. ఈసారి సర్పంచ్ ఎన్నికల్లో పాలకుర్తి నియోజకవర్గంలోని 188 సర్పంచ్ స్థానాలకు గాను 121 సీట్లు కైవసం తీసుకుని సత్తా చాటింది. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రెడ్డి తమదైన రీతిలో ప్రచారం చేపట్టడంతో అత్యధిక స్థానాలు కైవసం చేసుకున్నారని తెలుస్తోంది. వారు ప్రచారంలో సుదీర్ఘ ప్రసంగాలు, ఆకట్టుకునే మాటలతో వాడవాడ జల్లడ పట్టారు. పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు, పథకాలను వివరిస్తూ అభ్యర్థులకు పట్టం కట్టాలని కోరారు. వారి ప్రసంగాల ఫలితంతోనే అత్యధిక సర్పంచ్ స్థానాలను పార్టీ కైవసం చేసుకున్నట్లు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలపై వారు హర్షం వ్యక్తం చేస్తూ.. రానున్న రోజుల్లో సర్పంచులు మరింత పారదర్శకంగా పనిచేయాలని కోరారు. - పాలకుర్తి వాణి, ప్రత్యేక ప్రతినిధి

4లో





## మొండి బకాయిలపై దృష్టి పెట్టాలి

### ఘనపూర్ డీఈ సారయ్య

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** స్టేషన్ ఘనపూర్ డివిజన్ పరిధిలోని పాలకుర్తి సబ్ డివిజన్ లోని పలు గ్రామాల్లో బుధవారం విద్యుత్ బిల్లుల వసూల్ల కేంద్రాల్లో ఘనపూర్ ఆపరేషన్ (డిఈ) బి.సారయ్య పర్యవేక్షించి సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు. ఈసందర్భంగా మాట్లాడుతూ విద్యుత్ అభివృద్ధికి రెవెన్యూ వసూళ్లు ఇందనం లాంటివని విద్యుత్ సిబ్బంది పేరుకపోయిన మొండి బకాయిలపై ప్రత్యేకంగా దృష్టిపెట్టి ఈనెల చివరి వరకు బకాయిలు లేకుండా చూడాలన్నారు.విద్యుత్ వినియోగదారులు తమ,తమ కరెంటు బిల్లులు బకాయిలు లేకుండా,సక్రమంగా చెల్లించాలన్నారు, భద్రతా నియమాలను పాటిస్తూ విద్యుత్ ప్రమాదాలను నివారించేందుకు ప్రతీ ఒక్కరు సహకరించాలన్నారు.విద్యుత్ సిబ్బంది ఉదయం బిల్లుల వసూళ్లు నిర్వహిస్తూ సాయంత్రం వేళలో విద్యుత్ నియంత్రికల మరమ్మతులు నిర్వహిస్తూవినియోగదారులకు నిరంతరాయ సరఫరా అందించాలన్నారు.వినియోగదారులకు విద్యుత్ పరంగా ఎలాంటి సమస్యలు ఉన్నా సంబంధిత ఏఈల ద్వారా తమ దృష్టికి తేవాలన్నారు,వినియోగదారుల ప్రతీ సమస్యకు పరిష్కరిస్తామనిఈసందర్భంగా తెలిపారు.ఈకార్యక్రమంలో లైన్ ఇన్స్పెక్టర్ పూజారి రమేష్,అల్వాల మహేందర్ రెడ్డి,అసిస్టెంట్ లైన్మెన్ రామ కృష్ణ,తదితరులు పాల్గొన్నారు.




## మధిర టూ మహారాష్ట్ర..

- రెండు లారీలలో తరలిస్తున్న పిడిఎస్ బియ్యం
- డ్రైవర్లను రిమాండ్ కు పంపించిన పోలీసులు

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** జనగామ జిల్లా పాలకుర్తి మండలం,వల్మిడి క్రాస్ రోడ్ వద్ద వెహికల్ చెకింగ్ చేస్తుండగా రెండు లారీల్లో అనుమానాస్పదంగా బియ్యం రవాణా చేస్తుండగా పట్టుకుని సివిల్ సప్లై డిప్యూటీ తహసీల్దార్ కు అప్పగించారు. అవి పీడీఎస్ బియ్యము అవునో కాదో నిర్ధారణ చెయ్యగా, అవి ప్రభుత్వం సరఫరా చేసే పీడీఎస్ రైస్ అని నిర్ధారణ కావడంతో సివిల్ సప్లై డిప్యూటీ తహసీల్దార్ లచ్చిరాం నాయక్ ఫిర్యాదు మేరకు సదరు లారీ జార్ఖండ్ కు చెందిన డ్రైవర్ లపై,ఐతే కృష్ణ, ఐతే శ్రీకాంత్ హైదరాబాద్ కు చెందిన వ్యక్తుల పై కేసు నమోదు చేసి డ్రైవర్లను రిమాండ్ కు పోలీసులు పంపించారు.పరారీ లో ఉన్న ఐతే కృష్ణ,ఐతే శ్రీకాంత్ లు ఖమ్మం జిల్లా మధిర నుండి మహారాష్ట్రకు బియ్యం తరలిస్తున్నారని తెలిసి పట్టుకున్నమని,మొత్తం పీడీఎస్ బియ్యం 370 క్వింటాళ్ళు వాటి విలువ సుమారు సుమారు 16 లక్షలు ఉంటుందని,త్వరలోనే పరారీలో ఉన్న నిందితులను పట్టుకుంటామని పాలకుర్తి ఎస్సై పవన్ కుమార్ తెలిపారు.



## పుల్లయ్య గౌడ్ కు మోకుదెబ్బ నాయకుల నివాళులు

**పాలకుర్తి వాణి, దుగ్గొండి :** దుగ్గొండి మండల్ చాపల బండ గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు బోనగాని రవీందర్ గౌడ్, మొగిలి గౌడ్ తండ్రి కీ. శే. బొమ్మగాని పుల్లయ్య గౌడ్ ఇటీవల అనారోగ్యంతో స్వర్గస్తులయ్యారు. విషయం తెలిసిన గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ బుధవారం పుల్లయ్య గౌడ్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో గౌడ జనహక్కుల పోరాట సమితి మోకు దెబ్బ వరంగల్ జిల్లా అధ్యక్షులు గోప గాని వెంకటేశ్వర్లు గౌడ్,బోనగాని మొగిలి గౌడ్, నాగపూరి సారయ్య గౌడ్, నర్మెట సుదాకర్ గౌడ్,నాగపూరి సాంబయ్య గౌడ్, బండి సదానందం గౌడ్, నాగపూరి రాజేందర్ గౌడ్, శోభన్ గౌడ్, బోనగాని రాజేష్ గౌడ్, రంగు సాంబయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సేవే లక్ష్యంగా పని చేస్తా..

### ఆరో వార్డు సభ్యురాలు సునీత



**పాలకుర్తి వాణి, కొడకండ్ల :** నారబోయిన గూడెం గ్రామపంచాయతీ పరిధిలోని ఆరో వార్డు నుంచి జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి మూడవత్ సునిత యాకన్న నాయక్ ఘన విజయం సాధించారు. కేవలం 22 సంవత్సరాల అతి చిన్న వయస్సులోనే ప్రజల విశ్వాసాన్ని గెలుచుకొని, మహిళా శక్తికి ప్రతీకగా నిలిచిన సునిత యాకన్న నాయక్ గెలుపొందారు. విద్య, పరిశుభ్రత, తాగునీరు, వీధిదీపాలు, మౌలిక సదుపాయాలు వంటి అంశాలపై స్పష్టమైన హామీలతో ఎన్నికల బరిలోకి దిగిన ఆమె, ప్రజల ఆశలను నెరవేర్చే దిశగా అడుగులు వేయనున్నారు.ఈ విజయం కేవలం ఒక వ్యక్తిగత గెలుపు మాత్రమే కాక, మహిళలకు సాధికారత, యువతకు ప్రేరణ, గ్రామ అభివృద్ధికి కొత్త ఆశగా మారిందని గ్రామ పెద్దలు అభిప్రాయపడ్డారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా ప్రజాసేవే లక్ష్యంగా పని చేస్తామని, వార్డు అభివృద్ధికి ప్రతి క్షణం అందుబాటులో ఉంటామని సునిత యాకన్న నాయక్ తెలిపారు.



## ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

### సర్పంచ్ కమ్మగాని విజయ నాగన్నకు వినతి పత్రం

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనకు కృషి చేసిన ఉద్యమకారులను గుర్తించి వారికోసం ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జనగామ జిల్లా అధ్యక్షులు గుగులోతు రాములు నాయక్ (దేవ్‌సింగ్ ) డిమాండ్ల తో కూడిన వినతి పత్రాన్ని గ్రామ పంచాయతీ సర్పంచ్ కమ్మగాని విజయ నాగన్నగౌడ్, ఉప సర్పంచ్ గాదెపాక కిరణ్ లకు బుధవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో సన్మానించిన అనంతరం వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. గత అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఉద్యమకారులకు అండగా ఉంటామని హామీలతో కూడిన మ్యానిఫెస్టో విడుదల చేసిందని అనంతరం ఎన్నికలలో గెలుపొంది ఇచ్చిన హామీలను విస్మరిస్తుందని అన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం, పింఛను సదుపాయం హామీల కోసం కృషి చేయాలని, ప్రభుత్వ పథకాలలో, ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో తెలంగాణ ఉద్యమకారులకు ముందు ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎడవెల్లి దండయ్య,అనుముల అంజిరావు, వంగాల తిరుపతి రెడ్డి, గాదెపాక యాకయ్య, ఎడవెల్లి కొంరుమల్లు, సింగ మహేందర్ రాజు, గూడూరు లెనిన్, గాదెపాక మాహిందర్, పులి యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## వీబీజీ రాంజీ బిల్లును రద్దు చేయాలి

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** కేంద్ర ప్రభుత్వం మహత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి నూతనంగా తీసుకువచ్చిన విబిజి రాంజీ బిల్లును రద్దు చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న మండల కార్యదర్శి మాచర్ల సారయ్య డిమాండ్ చేశారు.బుధవారం పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో సిపిఎం ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఆర్ఎస్ఎస్ ఏజెండాను అమలు చేయడంలో భాగంగా ఉపాధి హామీ చట్టాన్ని కోట్లాదిమంది ప్రజల ఉపాధిని కాలరాసిందన్నారు.కూలీలకు చెల్లించే నిధులు ఎవరు చెల్లించాలని స్పష్టత లేదన్నారు.జాబ్ కార్డులు రెగ్యులేషన్ పేరుతో ఇప్పటికే కోట్లాదిమంది ఉపాధి కూలీల తొలగింపు ప్రక్రియ ప్రారంభించింది అన్నారు.వి బి జి రాంజీ అనే సాధారణ పథకాన్ని తీసుకురావడానికి ప్రజలు వ్యతిరేకించాలని కోరారు.ఇప్పటికైనా వి బీ జీ రాఘ్జీని తక్షణమే రద్దు చేయాలని లేనియెడల సిపిఎం ఆధ్వర్యంలో ప్రజలను సమీకరించి ఆందోళన పోరాటాలు ఉదృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం



మండల కమిటీ సభ్యులు సోమసత్యం, మాసంపల్లి నాగయ్య, ఏదునూరి మదార్, ముస్కు ఇంద్రారెడ్డి, కే బాబు, కే పద్మ, బి వెంకటనారాయణ, ఆర్ ప్రభాకర్, ఒగ్గుల కొమురయ్య, వై యాదమ్మ, జి కుమార్, సారయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కాలినడక బాట అన్యాక్రాంతంపై సర్పంచ్ కు ఫిర్యాదు

**పాలకుర్తి వాణి, పాలకుర్తి టౌన్ :** పాలకుర్తి నియోజకవర్గ పట్టణ కేంద్రంలోని గ్రామ పంచాయతీకి సంబంధించిన గల్లీలు, సందులు, కాలి నడకడ బాటలు కబ్జాలకు గురై అన్యాక్రాంతం అవుతున్నాయని వీటిపై వెంటనే గ్రామపంచాయతీ చర్యలు చేపట్టాలని సేవ్ పాలకుర్తి ఫోరం అధ్యక్షులు గూడూరు లెనిన్, కోఆర్డినేటర్ బండిపెల్లి మధు లు గ్రామ పంచాయతీ సర్పంచ్ కమ్మగాని విజయ నాగన్నగౌడ్, ఉప సర్పంచ్ గాదెపాక కిరణ్ లకు ఆధారాలతో లిఖిత పూర్వకంగా ఫిర్యాదు అందజేశారు. రాజీవ్ చౌరస్తాలోని సంతోషిమాత జ్యువెలరీ దుకాణం ఇంటి యజమాని మైస్కర్ వెంకన్న, తమ్మి మధు ఇంట మధ్య గల్లి (సందు) గ్రామ పంచాయితీ బాటగా బాటసారులకు అందుబాటులో ఉందని ఈ బాటను అక్రమంగా అతిక్రమించి, బాటసారులు నడవడానికి ఇబ్బంది కలిగిస్తూ ఇంటి యజమానులు మెట్ల నిర్మాణం చేపట్టారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మెట్ల వలన బాటసారులు అనేక ఇబ్బందులు పడుతున్నారని, ఈ గ్రామ పంచాయతీ బాటకు మధ్యలో పుటపాత్ పైన మిర్చీ బండిని ఏర్పాటు చేయించి వారి వద్దనుండి సంవత్సరానికి లక్షల రూపాయలు కిరాయి డబ్బులు వసూలు చేసుకుంటున్నారని ఫిర్యాదులో పేర్కొన్నామని అన్నారు. విషయం పై గ్రామపంచాయతీ అధికారికంగా చర్యలు తీసుకుని బాటసారులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని ఫిర్యాదు లో పేర్కొన్నారు.



# జాతరను విజయవంతం చేద్దాం

## వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

**పాలకుర్తి వాణి, హనుమకొండ:** పోలీస్ అధికారులు సమన్వయంతో పని చేసి మేడారం సమ్మక్క సారలమ్మ జాతర ను విజయవంతం చేయాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ అధికారులకు సూచించారు. జనవరి చివరి వారంలో ప్రారంభమయ్యే మేడారం సమ్మక్క సారలమ్మ జాతర వరంగల్ పోలీస్ కమిషనర్ కు ట్రాఫిక్ బందోబస్త్ బాధ్యతలు అప్పగించడంతో, వరంగల్ సీపీ కమిషనరేట్ కు చెందిన డిసిపి, అదనపు డిసిపి ఏసీపీ లతో హన్మకొండ జిల్లా కేంద్రం నుండి జాతర జరిగే ప్రదేశం జరిగే ప్రధాన రోడ్డు మార్గాన్ని సీపీ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ మార్గం లో వాహన పార్కింగ్, హోల్డింగ్, ట్రాఫిక్ సమస్యలు ప్రదేశాల్లో ఏర్పాటు బందోబస్త్ సీపీ క్షేత్ర స్థాయిలో సమీక్షా జరిపారు. అనంతరం సీపీ గట్టమ్మ గుట్ట వద్ద ఆర్టీసీ బస్సు లు, ప్రవైట్ వాహనాల పార్కింగ్ ప్రదేశాలతో పాటు,జాతర ప్రదేశాన్ని చేరుకునే మార్గాలు, అలాగే ట్రాఫిక్ సమస్య తలెట్టినప్పుడు ప్రత్యామ్నాయ మార్గాల పై సీపీ సంబంధిత పోలీస్ అధికారులను అడిగి తెలుసుకున్నారు.

### మొక్కులు చెల్లించుకున్న సీపీ

మేడారానికి చేరుకున్న వరంగల్ పోలీస్ కమిషనర్ సమ్మక్క సారలమ్మలను దర్శించుకొని మొక్కులను చెల్లించుకున్నారు. సీపీ వెంట ములుగు ఎస్పీ సుధీర్ కేకన్, ఈస్ట్ జోన్ డిసిపి అంకిత్ కుమార్, ములుగు ఓ. ఎస్. డి శివం ఉపాధ్యాయ, అదనపు డిసిపి ప్రభాకర్, ఏసీపీలు జితేందర్ రెడ్డి, సత్యనారాయణ, సతీష్ బాబు, ములుగు డి. ఎస్పీ రవీందర్ తో ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# గ్రామాలకు ప్రత్యేకంగా రూ.10లక్షలు

## సీఎం రేవంత్ రెడ్డి



**పాలకుర్తి వాణి, కొండగల్లు :** పార్టీలకతీతంగా గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలని సీఎం రేవంత్ కొత్త సర్పంచ్లకు పిలుపునిచ్చారు. ప్రజాసేవ చేసేందుకు ఇంతకంటే మంచి అవకాశం రాదని చెప్పారు. కొత్త ఏడాదిలో మేజర్ గ్రామ పంచాయతీలకు రూ. 10 లక్షలు, చిన్న గ్రామాలకు రూ.5 లక్షల చొప్పున స్పెషల్ డెవలప్మెంట్ నిధులు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ నిధులతో గ్రామ సమస్యలు పరిష్కరించుకోవాలని కొడంగల్లో సర్పంచ్ సన్మాన కార్యక్రమంలో సూచించారు.



# ఉప సర్పంచ్ కు సత్కారం

**పాలకుర్తి వాణి, పాలకుర్తి టౌన్ :** పాలకుర్తి నూతన ఉప సర్పంచ్ గాడేపాక కిరణ్ కు స్నేహితులు బుధవారం సన్మానించారు. సన్మానించిన వారిలో రాపాక అనిల్, జీడి నరేందర్, వద్లకొండ కుమార్, మహిపాల్ రెడ్డి, సోమన్న, గజేందరు, నసిరుద్దీన్, స్వప్న, సరిత తదితరులు ఉన్నారు.

# ప్రజా పోరాటాలతొనే గ్రామాల అభివృద్ధి

పాలకుర్తి వాణి, పాలకుర్తి : ప్రజా పోరాటాలతోనే గ్రామాల అభివృద్ధి జరుగుతుందని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న,మండల కార్యదర్శి మాచర్ల సారయ్య అన్నారు. బుధవారం పాలకుర్తి మండల కేంద్రంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు ఐలమ్మ స్మారక భవనంలో సిపిఎం మండల కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ నెల 17న జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో దర్దపల్లి గ్రామంలో 9వ వార్డు సభ్యునిగా గెలుపొందిన ముసుకు ఇంద్రారెడ్డిని సిపిఎం. మండల కమిటీ ఆధ్వర్యంలో పూలమాలవేసి శాలువాతో సన్మానం చేసి వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు సోమసత్యం, మాసంపల్లి నాగయ్య, ఏదునూరి మదార్, ముస్కు ఇంద్రారెడ్డి, కే .బాబు, కే. పద్మ, ఒగ్గుల కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.





# హిందువుల ఐఖ్యతే శ్రీరామ రక్ష

పాలకుర్తి వాణి, పాలకుర్తి టౌన్ : ఇటీవల బంగ్లాదేశ్ లో జీహాదీల చేతిలో హిందూ యువకుడు దీపు చంద్ర అతి కిరాతక హత్య సంఘటనతో యావత్ ప్రపంచ దేశాలు ఉలిక్కిపడ్డయి. బుధవారం సాయంత్రం విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలోని చౌరస్తా కూడలి వద్ద నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. హిందువులందరూ ఏకమై బంగ్లాదేశీ జీహాదీ గూండలకు నిరసనగా కొవ్వత్తి ర్యాలీ నిర్వహించారు. అనంతరం బంగ్లాదేశ్ హిందువులను రక్షించంటూ, హిందువులు సంఘటితమై నిలవాలంటూ నినాదాలు చేసారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు తాళ్లపల్లి రత్నాకర్, కార్యదర్శి కడార్ల భానుచందర్, కోశాధికారి మాదంశెట్టి భాస్కర్, తమ్మి రాంబాబు,చారగొండ్ల ప్రసాద్, తాళ్ల సోమనారాయణ, ఒర్రె కుమారస్వామి, బోనగిరి కృష్ణమూర్తి ,ఇమ్మడి దామోదర్, కమ్మగాని శ్రీకాంత్ గౌడు, మారం రవి, పబ్బ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా క్రిస్మస్ వేడుకలు



**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** ప్రేమ, కరుణ, త్యాగం, సోదరభావం అనే విలువలను ప్రపంచానికి చాటిన యేసుక్రీస్తు సందేశం మనందరికీ మార్గదర్శకం అని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ధరావత్ సురేష్ నాయక అన్నారు. బుధవారం కొడకండ్ల మండలం రామవరం గ్రామంలోని బేతల్ ప్రధాన మందిరంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని కేక్ కట్ చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రామవరం, నీలి బండ తండా, రామేశ్వరం గ్రామాల సర్పంచులు గిరగాని క్రాంతి కుమార్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నెంబర్ కొమ్ముల వెంగళరావు గుగులోతు రాకేష్ నాయక్, సుగుణమ్మ శ్రీను నాయక్, సీనియర్ నాయకులు వెంగళరావు, రామవరం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెంతల సురేందర్ రెడ్డి, మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పాస్టర్లు పాల్గొన్నారు.

# వల్మిడి ఉప సర్పంచ్ సంపత్ కు సన్మానం

పాలకుర్తి వాణి, పాలకుర్తి : పాలకుర్తి మండలం వల్మిడి గ్రామ ఉప సర్పంచ్‌గా వీరమల్ల సంపత్ కు మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మున్నూరుకాపు జిల్లా ప్రధాన కార్యదర్శి వీరమల్ల రాజు, మున్నూరు కాపు గ్రామ అధ్యక్షులు మారుపెల్లి అంజయ్య, వీరమల్ల దేవేందర్ ప్రధాన కార్యదర్శి, వీరమల్ల బాబయ్య సలహాదారులు, వీరమల్ల రామకృష్ణ, దూకుడు రాములు, ప్రచార కార్యదర్శి వీరమల్ల శ్రీకాంత్ పాల్గొన్నారు.








**పాలకుర్తి వాణి, ప్రత్యేక ప్రతినిధి:** జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ మరోసారి సత్తా చాటింది. ఎన్నికలు ఏదైనా ఫలితాలు మావే అన్న రీతిలో దూసుకెళ్తోంది. ఈసారి సర్పంచ్ ఎన్నికల్లో పాలకుర్తి నియోజకవర్గంలోని 188 సర్పంచ్ స్థానాలకు గాను 121 సీట్లు కైవసం తీసుకుని సత్తా చాటింది. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రెడ్డి తమదైన రీతిలో ప్రచారం చేపట్టడంతో అత్యధిక స్థానాలు కైవసం చేసుకున్నారని తెలుస్తోంది. వారు ప్రచారంలో సుదీర్ఘ ప్రసంగాలు, ఆకట్టుకునే మాటలతో వాడవాడ జల్లడ పట్టారు. పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు, పథకాలను వివరిస్తూ అభ్యర్థులకు పట్టం కట్టాలని కోరారు. వారి ప్రసంగాల ఫలితంతోనే అత్యధిక సర్పంచ్ స్థానాలను పార్టీ కైవసం చేసుకున్నట్లు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలపై వారు హర్షం వ్యక్తం చేస్తూ.. రానున్న రోజుల్లో సర్పంచులు మరింత పారదర్శకంగా పనిచేయాలని కోరారు. పల్లెల బాగుకోసం అంకిత భావంతో పనిచేయాలని, ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం లేకుండా బాధ్యతగా ఉండి పరిష్కరించాలని పిలుపునిచ్చారు.

## అభివృద్ధి కోసమే అనుక్షణం తాపత్రయం

నియోజకవర్గ అభివృద్ధి కోసమే అనుక్షణం తాము తాపత్రయం పడుతున్నట్లు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టీపీసీసీ ప్రెసిడెంట్ ఝాన్సీ రెడ్డి తెలిపారు. వారు పాలకుర్తి వాణి ప్రత్యేక ప్రతినిధితో మాట్లాడుతూ.. కొత్త సర్పంచులు క్రమశిక్షణతో పనిచేసి అభివృద్ధికి బాటలు వేస్తారని తెలిపారు. పార్టీలో కొందరు కోర్టులు ఉన్నారని, వారి ఏరివేతకు చర్యలు తీసుకుంటామన్నారు. పార్టీకి నష్టం చేకూరేలా ఎవరైనా ప్రవర్తిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. సొంత నిధులతో అనేక గ్రామాలను దత్తత తీసుకుని అభివృద్ధి చేస్తున్నామన్నారు. పేద ప్రజలకు రానున్న రోజుల్లో మరెన్నో సేవా కార్యక్రమాలు చేస్తామని, హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఫ్యామిలీ చారిటబుల్ ట్రస్ట్ అండగా ఉంటుందని తెలిపారు.

### పాలకుర్తి నియోజకవర్గం - సర్పంచ్ ఎన్నికల ఫలితాలు

| క్ర. సం | మండలం | మొత్తం ఓట్లు | పోలైన ఓట్లు | చెల్లని ఓట్లు | నోట | కాంగ్రెస్ | బి.ఆర్.ఎస్ | మెజారిటీ | పార్టీ |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | పాలకుర్తి | 51669 | 45572 | 786 | 158 | 22082 | 22546 | 464 | బి.ఆర్.ఎస్ |
| 2 | దేవరుప్పుల | 38906 | 33262 | 514 | 90 | 15619 | 17039 | 1420 | బి.ఆర్.ఎస్ |
| 3 | కొడకండ్ల | 28680 | 24954 | 370 | 73 | 14059 | 10452 | 3607 | కాంగ్రెస్ |
| 4 | తొర్రూర్ | 47123 | 39834 | 834 | 139 | 21085 | 17776 | 3309 | కాంగ్రెస్ |
| 5 | పెద్దవంగర | 24049 | 20944 | 457 | 49 | 11924 | 8514 | 3410 | కాంగ్రెస్ |
| 6 | రాయపర్తి | 46497 | 36409 | 808 | 151 | 21248 | 14202 | 7046 | కాంగ్రెస్ |
| | మొత్తం ఓట్లు | 236924 | 200975 | 3769 | 660 | 106017 | 90529 | 15488 | కాంగ్రెస్ |

Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341